epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక
www.samayamdaily.net



# ఆత్మీయ మిత్రుడిని కోల్పోయా...

* **మాగంటి మృతి పై ఎమ్మెల్యే కాలేరు భావోద్వేగం**

అంబర్ పేట, జూన్ 8(సమయం న్యూస్) : బీఆర్ఎస్ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తీవ్ర భావోద్వేగాని లోనయ్యారు. ఆదివారం ఉదయం మాదాపూర్‌లోని నివాసంలో మాగంటి గోపినాథ్ భౌతికకాయం వద్ద ఆయన నివాళులు అర్పించారు. మాగంటి మృతితో తాను మంచి ఆప్త మిత్రుడిని కోల్పోయానని అన్నారు. తన సహచరుడు ఇక లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ మరవలేమని అన్నారు. మాగంటి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.




# ముగిసిన హైదరాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నీ

హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, (సమయం న్యూస్ ) హైదరాబాద్ బండ్లగూడ జాగిర్ లోని గేమ్ పాయింట్ బ్యాట్మెంటన్ అకాడమీలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాట్మెంటన్ టోర్ని ఆదివారం ముగిసింది. బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ కానూరు వంశీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ తోడ్నికి పలువురు క్రీడా ప్రతినిధులతో పాటు అసోసియేషన్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి కలిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు విజ్ఞానం పెంచుతుందని వివరించారు. ఈ టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులకు పలువురు క్రీడా ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలి

: **ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గురు సాయి దత్**

హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, జూన్ 7: క్రీడాకారులందరూ క్రమశిక్షణతో మెలగాలని ఇంటర్నేషనల్ బ్యాట్మెంటల్ క్రీడాకారుడు గురు సాయి దత్ అన్నారు. ఆదివారం ఉప్పల్ భగయత్ లోని ఈ లైట్ విక్రాంత్ బ్యాట్మెంటల్ అకాడమీలో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటన్ జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమానికి ఆయనతో పాటు నేషనల్ క్రీడాకారుని దీప్తి రెడ్డి, జనరల్ సెక్రటరీ బిఏవిడి యు వి ఎన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి కలిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు విజ్ఞానం పెంచుతుందని వివరించారు. ఈ టోర్నీకి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు, కార్యదర్శి శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శి సాయి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి వెంకటేష్ గుప్తా సత్యం ఫణి కిషోర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు.



వీరఘట్టం పట్టణం జడ్ పి హైస్కూల్ దగ్గర జరిగిన పూర్వ విద్యార్థుల కలయిక 75వ వజ్రోత్సవం వేడుకల్లో ముఖ్య అదితిగా పాల్గొన్న పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ.

- సమయం న్యూస్, వీరఘట్టం

## ఆస్తికి సంబంధించి..

# సేవలను పొందడానికి ఇక సులభతరం..

జిహెచ్ఎంసి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్ వి కర్ణన్ ప్రజల ఇబ్బందులను లేకుండా ఇంటి వద్ద నుండే జి హెచ్ ఎం సి సేవలు పొందేందుకు వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టుతున్నారు. నగర్ నివాసితులు ఇబ్బందులను తొలగింపు,సమస్యా పరిష్కారానికి భౌతిక సేవల తో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటి వద్ద నుండే సమస్యలు ను తెలియజేయడానికి గతంలో ఉన్న యాప్ ను నివాసితులు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకొన్నారు. ప్రజావాణి లో నగర ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన సమస్యల పట్ల ఎక్కువ పిర్యాదులు రావడం తో ఇంటి వద్ద నుండి వారి సమస్యను పరిష్కరించుకునే విధంగా ఆన్ లైన్ సేవలు పొందే విధంగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆస్తి పన్ను స్వీయ అంచనా, ఆస్తి పన్ను సవరణ, మొబైల్ నంబర్ మార్పులు చేర్పులు, డోర్ నంబర్ సవరణ యాజమాని పేరు సవరణ తదితర సేవలు బయట గతంలోబ్ మీ సేవ కు వెళ్ళి దరఖాస్తు చేసుకునే వారు. మీ సేవ అధిక రుసుం చెల్లించే వారు ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా అవసరమైన సేవలు ఇంటి వద్ద నుండే పొందే వెసులు బాటు కల్పించారు. దీని వలన పౌర సేవలు వేగవంతంగా డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా డిటిజల్ సేవల ద్వారా ఆన్ లైన్ సేవలు ఉపయోగించుకుని సేవలు సులభతరం సౌలభ్యం కొరకు ముందడురు వేడిన నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జి హెచ్ ఎం సి కోరుతున్నది. దరఖాస్తు దారుడు తన ఇంటి పీ టి ఐ ఎన్ (PTIN) ద్వారా ఏ సేవలు పొందాల కుంటున్నారో సంబంధించిన సెల్ డెడ్, ఇతర అవసరమైన సహాక పత్రాలు ఆన్ లైన్ https://www.ghmc.gov.in ద్వారా సేవలు యాక్సెస్ ద్వారా సేవలు పొందవచ్చునని కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా సంబంధిత పత్రాల తో నేరుగా రెవెన్యూ విభాగానికి వెళ్ళి వారు పరిశీలన చేసిన తరువాత ఆమోదం లభిస్తుంది. ఆస్తి పన్ను మ్యుటేషన్ సేవలు కూడా పొందేందుకు ప్రస్తుతం ప్రగతి దశలో కలదు.ఈ సేవలు కూడా త్వరలో అందుబాటులోకి తీసుకొని రావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# నగరంలో ఆహార కల్తీ నియంత్రణ కు పటిష్ఠమైన చర్యలు

హైదరాబాద్ జూన్ 08(సమయం న్యూస్) : ఆహార పదార్థాలు కల్తీ నియంత్రణ కు జి హెచ్ ఎం సి పరిధిలో పటిష్టమైన చర్యలు తీసుకొనుటకు ప్రాధాన్యత నివ్వడం జరిగింది. హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులు కల్తీ లేని పౌష్టికాహారం అందించాలనే లక్ష్యం తో ఆహార భద్రత విభాగం ద్వారా ఆహార వినియోగం సురక్షితంగా ఉండేలా కృషి చేస్తున్నది. ఆహార కల్తీని నియంత్రించడానికి జి హెచ్ ఎం సి ఆహార భద్రత విభాగం ద్వారా 2024 సంవత్సరంలో 1887శాంపిల్ లను సేకరించిన వాటిలో 95 నమూనాలను ఆహార భద్రత,ప్రమాణాల చట్టం 2006 ప్రకారం ఉల్లంఘినట్లు తేలింది. ఆహార ఉత్పత్తుల కల్తీకి పాల్పడిన ఆహార వ్యాపారుల పై రూ.30.60 లక్షల జరిమాన విధించబడినది. అంతేకాకుండా 12 కేసులు కల్తీ ఉత్పత్తులు మానవ వినియోగానికి సురక్షితం కాదని నివేదించబడింది దానికి తోడు ఆహారవ్యాపారుల పై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోనైనది. 2024_25 ఆర్థిక సంవత్సరం లో నగరంలో 210 శిక్షణ అవగాహన శిబిరాలు నిర్వహించి ఇందులో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం ఉపయోగించి 4006 స్పాట్ పరీక్షలు నిర్వహించారు తద్వారా వీధి ఆహార విక్రేతలకు ప్రాథమిక పరిశుభ్రత అవసరాలతో పాటుగా ఆహారాన్ని తయారు కు వారు ఉపయోగించే మూడి పదార్థాలన నాణ్యత గుర్తించి అవగాహన కల్పించనైనది. వీధి , వ్యాపార విక్రేతలు హాకర్ల కు 1500 రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేశారు. ఇవే కాకుండా హాస్టల్స్ తనిఖీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 117 వసతి గృహాలను ఎల్ బి నగర్, కూకట్ పల్లి శేరిలింగం పల్లి జోన్లు తో పాటుగా అశోక్ నగర్ దిల్సుఖ్నగర్ అమీర్ పేట్ ప్రాంతాల్లో తనిఖీ చేసి 74 వసతి గృహాల యాజమాన్యాలకు నోటీస్ లు జారీ చేయడమైనది 12 హాస్టల్స్ కిచెన్ లు మూసి వేయబడ్డాయి. 70 హాస్టల్స్





ghmc చట్టం 1955 ప్రకారం బృందాలు రూ.5.09 లక్షలు జరిమాన విధించారు. Ghmc ఫుడ్ సేఫ్టీ విభాగం వీధి ఆహార విక్రతలు నుండి పెద్దఎత్తున హోటళ్లు రెస్టారెంట్ తయారీ యూనిట్లు నుండి రిటైలర్ వరకు ఆహార వ్యాపారాల కార్యక్రమాలన్నింటిని పర్యవేక్షిస్తూ ప్రజలు తినే ఆహారం సురక్షితంగా పరిశుభ్రమైన పద్ధతిలో నిర్ధారించడానికి విశేష కృషి చేస్తున్నది.

# క్రీడా ప్రోత్సాహక విధానాలతో పలు క్రీడా కార్యక్రమాలు

* **ఘనంగాఫిట్ ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ -2025**
* **సిమ్మింగ్ క్రీడను మరింత ప్రోత్సహిస్తాం**
* **స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**




అంబర్ పేట, జూన్,8 (సమయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలతో రాష్ట్రంలోని క్రీడా ప్రాంగణాలన్నీ కళకళలాడుతున్నాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఈరోజు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫిట్ ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి ఇస్తున్న అధిక ప్రాధాన్యతో క్రీడా కార్యక్రమాలతో క్రీడా మైదానాలన్నీ కళకళలాడుతున్నాయని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వివిధ క్రీడా సంఘాలు వివిధ ప్రవేట్ సంస్థలు నిర్వహించే క్రీడా కార్యక్రమాలకు సంపూర్ణంగా సహకరిస్తుందని దీనివల్ల వివిధ క్రీడా పోటీలతో తెలంగాణలో మంచి క్రీడా వాతావరణం నెలకొందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరికి జీవితంలో అవసరమైన స్విమ్మింగ్ క్రీడను నిర్వాహకులు కుమార్ వినోద్ తదితరులు పాల్గొన్నారు ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2025. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలతో రాష్ట్రంలోని క్రీడా ప్రాంగణాలన్నీ కళకళలాడుతున్నాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఈరోజు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫిట్ ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి ఇస్తున్న అధిక ప్రాధాన్యతో క్రీడా కార్యక్రమాలతో క్రీడా మైదానాలన్నీ కళకళలాడుతున్నాయని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వివిధ క్రీడా సంఘాలు వివిధ ప్రవేట్ సంస్థలు నిర్వహించే క్రీడా కార్యక్రమాలకు సంపూర్ణంగా సహకరిస్తుందని దీనివల్ల వివిధ క్రీడా పోటీలతో తెలంగాణలో మంచి క్రీడా వాతావరణం నెలకొందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరికి జీవితంలో అవసరమైన స్విమ్మింగ్ క్రీడను నిర్వాహకులు కుమార్ వినోద్ పాశ్వాన్,తదితరులు పాల్గొన్నారుఫ్రీ స్టయిల్ బ్లాక్ స్ట్రోక్, బటర్ఫ్లై బటర్ఫ్లై స్టైల్ 50 మీటర్స్ విభాగాలు జరిగిన ఈ పోటీల్లో దాదాపు 200 మంది స్విమ్మర్లు పాల్గొన్నారు. అండర్ 8 బాలికల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా అవ్య, బాలుర విభాగంలో కోల్ల తారక్ నిలిచారు. అండర్ 10 బాలికల విభాగంలో బన్సాల్ బాలుర విభాగంలో సిద్ధార్థ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా స్థానం దక్కించుకున్నారు. అండర్ 12 బాలికల విభాగంలో క్రిష బాలుర విభాగంలో కేతన్ నిశ్చింతన్ లు స్థానం సంపాదించారు. అండర్ 14 బాలికల విభాగంలో కొంగర సింధూర, బాలుర విభాగంలో అర్జున్ కస్వానా లు స్థానం దక్కించుకున్నారు. అండర్ 16 బాలికల విభాగంలో రితిక బాలుర విభాగంలో సోహన్ లు నిలువగా అండర్ 18 బాలుర విజేతగా సోహన్ విజయం దక్కించుకున్నారు. వీరందరికీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి బహుమతులు అందజేశారు.








## నూతన చైల్డ్ మెంట్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఈటల రాజేందర్, పిల్లి రామరాజు యాదవ్

నల్గొండ పట్టణం వాస్తవ్యులు గంగానబోయిన వెంకన్న కుమారుడు ప్రవీణ్ హైద్రాబాద్ లోని హయత్ నగర్ పరిధిలో కోలన్ శివరెడ్డి కాలనీలో నూతన చెల్డ్ మెంట్ ప్లే స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు గౌ'శ్రీ ఈటల రాజేందర్ గారు,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి గారు, నల్గొండ



బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ గారు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..

## యువత చూపు బిఆర్ఎస్ వైపు

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల ,జూన్ 8 , సమయం న్యూస్ : రాష్ట్రంలోని యువత మొత్తం బిఆర్ఎస్ వైపు చూస్తుందని రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కనకరాజు ఆదివారం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి యువతను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గా



ఉన్న కనకరాజు చేరికతో బిఆర్ఎస్ బలపడుతుందని ఆయన తెలిపారు. పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులను ఆదరిస్తామని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి యువత నాయకత్వం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, జింక గోపాల్, యాదిరెడ్డి, లక్ష్మణ్ ,సూర్యనారాయణ, చంద్రారెడ్డి, శ్రీకాంత్, కౌశిక్ గౌడ్, వినోద్ గౌడ్ ,చంద్రశేఖర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

* **శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు**

శివంపేట్ జూన్ 8 ( సమయం న్యూస్) : శివంపేట్ మండలం గూడూరు: శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల శిలాన్యాసం,



ప్రాణప్రతిష్ట కార్యక్రమం జూన్ 5వ తేదీన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉదయం 7:40 గంటలకు మూర్తుల ప్రాణ ప్రతిష్ట పూజలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమానికి శ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ హాజరై పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన అతిథుల్లో మాజీ ఐఏఎస్ అధికారి ఎస్. నరసింగరావు, రిటైర్డ్ సెషన్స్ జడ్జ్ వి. బలరామ్, సాయి తత్వ ప్రచారకులు మైనంపాటి ప్రసాద్, డీఎస్పీ రామారావు, న్యాయవాది సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర బసవరాజ్ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు టీ. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ పుణ్యదినాన్ని గుర్తుగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (DCCB) చైర్మన్ కిమిడి నాగార్జున గారి యొక్క ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గున్న పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ

## చౌక ధరల దుకాణం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మెదక్ జూన్ 08( సమయం న్యూస్) : రామాయణపేట మండలం అక్కన్నపేట చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక పరిశీలన ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అక్కన్నపేట చౌక ధరల రైస్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. బియ్యం నాణ్యతను ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ పని విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు.





## పంచముఖ హనుమాన్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

జిన్నారం, జూన్ 8 , సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలోని రామాలయం ఆవరణలో శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహ నిర్మాణం కొరకు ఆదివారం హోమం మరియు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ ,అమ్మ నాన్న కన్స్ట్రక్షన్ చైర్మన్ స్వామి రాజ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ మాట్లాడుతూ రామాలయం ఆవరణలో 33 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి నిర్మాణం చేయడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు. గ్రామస్తుల చేయూతతో విగ్రహ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజు గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మాణిక్ యాదవ్, నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన మాగంటి సేవలు చిరస్మరణీయం

* **BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
* **ఒక మంచి నాయకుడిని కోల్పోయాం.. మాగంటి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు - కేటీఆర్**
* **మహాప్రస్థానంలో ముగిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు**
* **అంతిమ యాత్రలో పాడె మోసిన కేటీఆర్, హరీష్ రావు**
* **హుందాతనానికి మారుపేరుగా నిలిచిన నేత మాగంటికి ఘన నివాళి**



హైదరాబాద్ జూన్08(సమయం న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం BRS పార్టీకి తీరని లోటు అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాగంటి ఇక లేరనే విషయం తెలియగానే ఉదయం హుటాహుటిన సతీమణి శైలిమ గారు, తన కుమారుడు హిమాన్షుతో కలిసి కేటీఆర్ ఆసుపత్రికి చేరుకున్నారు. శోకసముద్రంలో మునిగిపోయిన మాగంటి గోపీనాథ్ కుటుంబసభ్యులను కేటీఆర్ ఓదార్చారు. మాగంటి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన కేటీఆర్.. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. సోదరుడు, మృదుస్వభావి అయిన మాగంటి గోపీనాథ్ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వరుసగా మూడుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజానాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఒక మంచి నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. ప్రతినిత్యం ప్రజాసేవలో నిమగ్నమైన మాగంటి.. రాజకీయాల్లో హుందాతనానికి మారుపేరుగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. మాదాపూర్ లోని నివాసం నుంచి మొదలైన మాగంటి అంతిమయాత్రలో కేటీఆర్, హరీష్ రావు కలిసి పాడె మోసారు. మహాప్రస్థానంలో జరిగిన అంత్యక్రియల్లో కేటీఆర్ తో పాటు BRS పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, మాగంటి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలను అధికార లాంచనాలతో నిర్వహించిన ప్రభుత్వానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.




## మా గోడు పట్టించుకోరా

**- నల్లవల్లి గ్రామస్తుల ఆవేదన**

గుమ్మడిదల , జూన్ 8 , సమయం న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని నల్లవల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులు మా గోడు పట్టించుకోరా అని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లవల్లి గ్రామంలో డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు ఆదివారానికి 124వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 124 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం మా గోడు వినడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం, నాయకులు మా గ్రామం పై ఎందుకింత వివక్ష చూపిస్తున్నారని వారన్నారు .పచ్చని అడవి ప్రాంతంలో డంపు యార్డ్ ఏర్పాటు చేయడం మా గ్రామ నాశనానికి నాంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి ప్రతిపాదిత డంప్ యార్డ్ ను పూర్తిగా రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు.

## ఆస్తికి సంబంధించిన సేవలను పొందడానికి ఇక సులభతరం

జి హెచ్ ఎం సి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్ వి కర్ణన్ ప్రజల ఇబ్బందులను లేకుండా ఇంటి వద్ద నుండే జి హెచ్ ఎం సి సేవలు పొందేందుకు వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టుతున్నారు. నగర్ నివాసితులు ఇబ్బందులను తొలగింపు,సమస్యా పరిష్కారానికి భౌతిక సేవల తో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటి వద్ద నుండే సమస్యలు ను తెలియజేయడానికి గతంలో ఉన్న యాప్ ను నివాసితులు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకొన్నారు. ప్రజావాణి లో నగర ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన సమస్యల పట్ల ఎక్కువ పిర్యాదులు రావడం తో ఇంటి వద్ద నుండి వారి సమస్యను పరిష్కరించుకునే విధంగా ఆన్ లైన్ సేవలు పొందే విధంగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆస్తి పన్ను స్వీయ అంచనా, ఆస్తి పన్ను సవరణ, మొబైల్ నంబర్ మార్పులు చేర్పులు, డోర్ నంబర్ సవరణ యాజమాని పేరు సవరణ తదితర సేవలు బయట గతంలోబ్ మీ సేవ కు వెళ్ళి దరఖాస్తు చేసుకునే వారు. మీ సేవ అధిక రుసుం చెల్లించే వారు ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా అవసరమైన సేవలు ఇంటి వద్ద నుండే పొందే వెసులు బాటు కల్పించారు. దీని వలన పౌర సేవలు వేగవంతంగా డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా డిటిజల్ సేవల ద్వారా ఆన్ లైన్ సేవలు ఉపయోగించుకుని సేవలు సులభతరం సౌలభ్యం కొరకు ముందదురు వేడిన నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జి హెచ్ ఎం సి కోరుతున్నది. దరఖాస్తు దారుడు తన ఇంటి పీ టి ఐ ఎన్ ( PTIN) ద్వారా ఏ సేవలు పొందాల కుంటున్నారో సంబంధించిన సెల్ డెడ్, ఇతర అవసరమైన సహక పత్రాలు ఆన్ లైన్ https://www.ghmc.gov.in ద్వారా సేవలు యాక్సెస్ ద్వారా సేవలు పొందవచ్చునని కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా సంబంధిత పత్రాల తో నేరుగా రెవెన్యూ విభాగాని కి వెళ్ళి వారు పరిశీలన చేసిన తరువాత ఆమోదం లభిస్తుంది. ఆస్తి పన్ను మ్యుటేషన్ సేవలు కూడా పొందేందుకు ప్రస్తుతం ప్రగతి దశలో కలదు.ఈ సేవలు కూడా త్వరలో అందుబాటులోకి తీసుకొని రావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.


# 'వాళ్లు ఆహ్వానిస్తేనే అక్కడికి వెళ్లా..': ఆర్సీబీ ఈవెంట్‌పై సిద్ధరామయ్య కామెంట్స్

బెంగళూరు: ఆర్సీబీ విజయోత్సవం వేళ బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట పెను విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11మంది ప్రాణాలు కోల్పోగా, 47మంది గాయపడ్డారు. దీంతో సిద్ధరామయ్య సర్కార్ తీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కొందరిని అరెస్టు చేసిన పోలీసులు.. తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆదివారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) సభ్యులు ఆహ్వానిస్తేనే తాను ఆర్సీబీ ఈవెంట్‌కు వెళ్లానన్నారు. అంతే కాకుండా ఈ కార్యక్రమానికి గవర్నర్ సైతం హాజరవుతున్నారంటూ తనకు వారు చెప్పారని సీఎం తెలిపారు. ''కేఎస్‌సీఏ కార్యదర్శి, కోశాధికారి నా వద్దకు వచ్చి ఆర్సీబీ ఈవెంట్‌కు ఆహ్వానించారు. ఈ వేడుకను మేం నిర్వహించలేదు.. కేఎస్‌సీఏ మాత్రమే ఏర్పాటు చేసింది. గవర్నర్ సైతం వస్తున్నారని నాతో వారు చెప్పారు. నన్ను ఆహ్వానించిన తర్వాతే నేనక్కడికి వెళ్లాను. వాళ్ల ఆహ్వానం మేరకు వెళ్లడం తప్ప నాకు ఇంకేమీ తెలియదు. అసలు



స్టేడియం వద్దకు నన్ను ఆహ్వానించలేదు'' అని సీఎం అన్నారు. చిన్నస్వామి స్టేడియం సమీపంలోని కర్ణాటక విధాన సౌధ వద్ద క్రికెటర్లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. వీఐపీల రాకతో 5వేల మంది పోలీసు బలగాలు చీలడంతో ఆ తర్వాత కొద్దిసేపటికే స్టేడియం వద్ద తొక్కిసలాటకు దారి తీసిందని భాజపా పేర్కొంటోంది. ఇదిలా ఉండగా.. ఈ కార్యక్రమానికి అనూహ్యంగా భారీ స్థాయిలో జనం రావడం, పోలీసులు అదుపు చేయలేకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరు నగర పోలీస్ కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. మరోవైపు, చిన్నస్వామి మైదానం వెలుపల తొక్కిసలాటలో 11 మంది మరణించిన ఘటనకు నైతిక బాధ్యత వహించి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంస్థ కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఈఎస్ జైరామ్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ ఘటనలో తమ పాత్ర ఏమీ లేకపోయినా, నైతిక బాధ్యత వహించి రాజీనామా చేస్తున్నామని కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్‌కు పంపిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

## 270 ఏళ్ల తర్వాత అనంతపద్మనాభస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం



తిరువనంతపురం: కేరళలోని ప్రఖ్యాత అనంతపద్మనాభ స్వామి ఆలయ పరిసరాలు 'నారాయణ' మంత్రంతో మార్మోగాయి. సుమారు 270 ఏళ్ల తర్వాత తొలిసారిగా జరిగిన మహా కుంభాభిషేకంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన నేపథ్యంలో గర్భగుడి శిఖరంపై మూడు కలశాలను ప్రతిష్ఠించారు. అనంతరం విశ్వక్సేనుడి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. ఈ విగ్రహం 300 ఏళ్ల క్రితం నాటిది. 'కటు సర్కార యోగం' విధానంలో దీనిని తయారు చేశారు. ప్రధాన ఆలయ ఆవరణలోని తిరువంబడి శ్రీ కృష్ణ ఆలయం వద్ద అష్టబంధ కలశాన్ని ప్రతిష్ఠించారు. అంతకుముందు ట్రావెన్ కోర్ సంస్థానానికి చెందిన మూలమ్ తిరునాల్ రామ వర్మ కుటుంబ సభ్యులు ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలశ ప్రతిష్ఠాపనకు మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లారు. కేరళ గవర్నర్ విశ్వనాథ్ రాజేంద్ర అలేఖర్ హాజరై.. ఈ అపురూప ఘట్టాన్ని చివరి దాకా వీక్షించారు. ఆధ్యాత్మిక శక్తిని బలోపేతం చేయడం, ఆలయ పరిసరాలను మరింత పవిత్రం చేయడమే ఈ మహాకుంభాభిషేకం లక్ష్యమని ఆలయ అధికారులు తెలిపారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ఇలాంటి క్రతువు నిర్వహించడం 270 ఏళ్లలో తొలిసారి అని చెప్పారు. పద్మనాభస్వామి ఆలయం పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశిస్తూ 2017లో సుప్రీం కోర్టు ఓ కమిటీని ఏర్పాటు చేసింది. పనులు ప్రారంభమైనప్పటికీ... కొవిడ్ కారణంగా వేగంగా ముందుకు సాగలేదు. 2021 తర్వాత వివిధ దశల్లో పనులను పూర్తి చేశారు.

## డీఎంకే అవినీతి పుట్ట పెరిగిపోయింది.. తమిళనాట ఎన్డీఏ అధికారం ఖాయం: అమిత్ షా

చెన్నై: డీఎంకే సారథ్యంలోని కూటమి ప్రభుత్వంపై కేంద్రమంత్రి అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఎమ్‌కే. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే సర్కార్ నాలుగేళ్లుగా అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. మధురైలో ఏర్పాటు చేసిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వకూటమి అవినీతి పుట్ట పెరిపోయింది. అది తన పరిమితులను దాటేసింది. కేంద్ర ప్రభుత్వం అందించిన రూ.450 కోట్ల పోషకాహార కిట్లను ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పగించి భారీ కుంభకోణానికి పాల్పడింది. దీని వల్ల పేదలకు పోషకాహారం అందకుండా చేసింది. రూ.4,600 కోట్ల ఇసుక కుంభకోణానికి పాల్పడింది. దీంతో పేదలు



అధిక ధరకు ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోంది'' అని షా విరుచుకుపడ్డారు. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) కుంభకోణం గురించి అమిత్ షా ప్రస్తావించారు. ''దీని వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.39 వేల కోట్ల నష్టం వాటిల్లింది. అలా జరగకపోయి ఉంటే ప్రతి పాఠశాలలో అదనంగా రెండు గదులు నిర్మించేందుకు సహాయపడేది. డీఎంకే అవినీతి జాబితా అంతా నా వద్ద ఉంది. కానీ, ఒక్కొక్కటి వివరించేందుకు సమయం సరిపోదు'' అని ఆరోపించారు. మరోవైపు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కూడా షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ''స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. పశ్చిమ బెంగాల్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వచ్చే ఎన్నికల్లో డీఎంకేను ప్రజలు అధికార గద్దె దింపడం ఖాయం. 2026లో జరగనున్న బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో ఎన్డీఏ కచ్చితంగా విజయం సాధిస్తుంది. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది'' అమిత్ షా అని ధీమా వ్యక్తం చేశారు.

## పాకిస్థాన్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలే.. ఆధారాలివిగో!

దిల్లీ: పహల్గాం ఉగ్రదాడితో తీవ్ర ఆవేదనకు గురైన భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. గంటల వ్యవధిలోనే వాటిని నేలమట్టం చేసింది. ప్రతీకారదాడులకు దిగిన పాకిస్థాన్‌ను కూడా చావుదెబ్బ కొట్టింది. అయితే, ఆపరేషన్ సిందూర్ తమపై పెద్దగా ప్రభావం చూపలేదని ప్రపంచ దేశాలను పాకిస్థాన్ నమ్మించే ప్రయత్నం చేసింది. అంతేకాకుండా భారత్‌లోని కీలక సైనికస్థావరాలను ధ్వంసం చేశామని గొప్పలు చెప్పుకుంటోంది. పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సుఖోయ్ 30ఎంకేఐ యుద్ధవిమానాన్ని ధ్వంసం చేశామని, గుజరాత్‌లోని భుజ్ ఎయిర్‌ఫీల్డ్‌లో ఉన్న ఎస్400 యూనిట్‌ను కూల్చివేశామని చెబుతోంది. అయితే, ఇవన్నీ బడాయి మాటలేనని ఇప్పటికే భారత్ చెప్పింది. తాజాగా, ప్రముఖ ఇమేజరీ అనలిస్ట్ డమియెన్ సైమన్ 'ఎక్స్'లో పోస్టు చేసిన శాటిలైట్ చిత్రాలు.. పాకిస్థాన్‌వి ఉత్తరకుమార ప్రగల్భాలేనని మరోసారి నిరూపించాయి. ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సుఖోయ్ విమానాన్ని ధ్వంసం చేశామంటూ ఇటీవల పాకిస్థాన్ ఓ చిత్రాన్ని విడుదల




చేసిన సంగతి తెలిసిందే. అయితే, అది ఆపరేషన్ సిందూర్ కంటే ముందే తీసిన చిత్రమని రివ్యూలో తేలింది. అసలు అది సుఖోయ్ యుద్ధవిమానమే కాదు. రోజువారీ మెయింటెనెన్స్‌లో భాగంగా ఎంఐజీ29 ఇంజిన్‌ను శుభ్రం చేస్తున్నప్పటి చిత్రమది. దానిని తనకు అనుకూలంగా మలచుకునేందుకు పాక్ శాయశక్తులా ప్రయత్నించి విఫలమైంది. మరోవైపు.. భుజ్ ఎయిర్‌బేస్‌లోని ఎస్400 రేడార్ సిస్టమ్‌ను కుప్పకూల్చినట్లు పాకిస్థాన్ విపరీతమైన ప్రచారం చేసింది. తమ వాదనలకు బలం చేకూరుస్తూ ఓ ఫొటోను కూడా విడుదల చేసింది. ఎయిర్‌బేస్‌లో అక్కడక్కడా నల్లటి మచ్చలు చూపిస్తూ.. అందర్నీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే, అవి ఇంధనపు మరకలని రివ్యూలో తేలింది. ఎస్400 అనేది సంచార క్షిపణి వ్యవస్థ. ఒక చోట నుంచి మరో చోటకి తరలించవచ్చు. అలా క్షిపణి వాహనాన్ని తరలిస్తున్నప్పుడు.. దాని నుంచి ఇంధనం లీకై అలా మచ్చలు ఏర్పడినట్లు తేలింది. అంతేకాకుండా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగడానికి ముందే ఆ చిత్రం తీసినట్లు స్పష్టమైంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌లోని ఆదంపూర్ ఎయిర్ బేస్‌పై దాడి చేసి ఎస్400పై దాడి చేశామంటూ తప్పుడు ప్రచారం చేసింది. అక్కడి ఫొటోను పూర్తిగా మార్ఫింగ్ చేసి.. భారత్ కీలక స్థావరాన్ని ధ్వంసం చేశామని గొప్పలు చెప్పుకొంది.

## బిహార్‌లో పోటీ చేస్తా : చిరాగ్ పాశ్వాన్

దిల్లీ: లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి.. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే.. దీనిపై ఇటీవల ఎదురైన ప్రశ్నలకు ఆయన సరైన సమాధానం ఇవ్వలేదు. తాజాగా ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన పార్టీ ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ''బిహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తాను. నా రాష్ట్ర ప్రజల కోసం ఇది తప్పకుండా చేస్తాను. నేను రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడిని. ఆయన కలల్ని సాకారం చేసేందుకు పాటు పడతాను. బిహార్ ప్రజల అభివృద్ధికే నా తొలి ప్రాధాన్యం. ఎన్నికల్లో నేను ఏ స్థానం నుంచి పోటీ చేయాలనేది ప్రజలే



నిర్ణయిస్తారు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల హితం కోసమే'' అని చిరాగ్ పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ప్రతిపాదనను అధికారికంగా ప్రకటించేందుకు లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) యోచిస్తోందని.. అందుకోసం త్వరలోనే కార్యనిర్వాహక సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే స్పందించిన చిరాగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## దేశంలో ఆరు వేలు దాటిన కొవిడ్ కేసులు.. 65మంది మృతి

దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య ఆరు వేలు దాటింది. ఇప్పటి వరకు కొవిడ్‌తో దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఆ శాఖ తాజా డేటా ప్రకారం.. జూన్ 8న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 6,133లకు చేరింది. గత 24 గంటల్లో 378 కొత్త కేసులు నమోదుకాగా.. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా 1950 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, పశ్చిమబెంగాల్, దిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

*** రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..**


డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. కేరళలో అత్యధికంగా 1950



కేసులు నమోదయ్యాయి. గుజరాత్ 822, పశ్చిమబెంగాల్ 693, దిల్లీ 686, మహారాష్ట్ర 595, కర్ణాటక 366, ఉత్తరప్రదేశ్ 219, తమిళనాడు 194, రాజస్థాన్ 132, హరియాణా 102, ఆంధ్రప్రదేశ్ 86, బిహార్ 49, ఛత్తీస్‌గఢ్ 41, మధ్యప్రదేశ్ 39, పంజాబ్ 35, ఒడిశా 33, సిక్కిం 23, పుదుచ్చేరి 15, తెలంగాణ 10, జమ్మూ కశ్మీర్, గోవా, ఉత్తరాఖండ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 9 చొప్పున కేసులు, అస్సాం 6, ఝార్ఖండ్ 4, హిమాచల్ ప్రదేశ్ 3, చండీగఢ్ 2, త్రిపురలో ఒకరు వైరస్ బారినపడినట్లు తెలుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్, మిజోరాంలలో ఎటువంటి కేసులు నమోదు కాలేదు.

## ఆ విషయంలో నేను కర్ణాటక, ఆంధ్రకూ.. అండగా నిలుస్తా: కమల్ హాసన్

మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ భాషా వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తాజాగా జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాఠశాలల్లో ఒక నిర్దిష్టమైన భాషను విద్యార్థులపై బలవంతంగా రుద్దడం వల్ల అభ్యాస ప్రక్రియకు ఆటంకం కలుగుతుందని కమల్ అన్నారు. ఈ విషయంలో తాను కేవలం తమిళనాడుకు మాత్రమే కాకుండా పంజాబ్‌కు, కర్ణాటకకు, ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తీసుకురావడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ''చదువు విషయంలో విద్యార్థులకు ఎటువంటి అడ్డంకులు సృష్టించకూడదు. ఒక భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలి అంటే స్పానిష్, చైనీస్ ఏదైనా నేర్చుకోవచ్చు. దేశంలో ఎన్నో ఏళ్లుగా ఆంగ్ల విద్య స్థిరంగా కొనసాగుతోంది. దానిని ఒక్కసారిగా భర్తీ చేయాలనుకుంటే ఆ ప్రభావం విద్యార్థులపై పడుతుంది. మాపై హిందీని బలవంతంగా రుద్దితే మరి మా మాతృ భాష ఏమవ్వాలి? దేశంలో ఉన్న 22 అధికారిక భాషల్లో తమిళం ఒకటి కాదా?'' అని కమల్ ప్రశ్నించారు.



## ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్.. టీమ్ఇండియాకు కొత్త కోచ్

త్వరలో టీమ్ఇండియా ఇంగ్లాండ్ గడ్డపై ఐదు టెస్టులు ఆడనుంది. భారత జట్టుకు ఇది కీలకమైన సిరీస్. ఎందుకంటే ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2025 2027 ప్రారంభం కానుంది. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమ్ఇండియా కాస్త డీలా పడింది. సీనియర్ల నిష్క్రమణతో జట్టులోకి కొంతమంది యువ ఆటగాళ్లు ఎంట్రీ ఇచ్చారు. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో కొత్త, పాత ప్లేయర్ల కలయికతో ఉన్న జట్టు ఇంగ్లాండ్‌ను ఏ విధంగా ఎదుర్కొంటుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ టూర్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌ను మార్చింది. ప్రస్తుతం ఈ బాధ్యతలు చూస్తున్న సోహమ్ దేశాయ్ స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన అడ్రియన్ లే రౌక్స్ ను నియమించింది. ప్రస్తుతం ఆయన ఇంగ్లాండ్‌లో భారత జట్టుతో కలిశారు. ఆటగాళ్లతో కసరత్తులు చేయిస్తున్నారు. ఆటగాళ్ల స్ట్రెంత్ అండ్ కండీషనింగ్‌లో అడ్రియన్ లే రౌక్స్‌కు మంచి అనుభవం ఉంది. ఈయన గతంలోనూ టీమ్ఇండియాకు సేవలందించారు. 2022 జనవరి నుంచి మే 2003 వరకు స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌గా పనిచేశారు. అంతేకాదు ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు గత ఆరేళ్లపాటు కండీషనింగ్ కోచ్‌గా వ్యవహరించి తనదైన మార్క్ చూపించారు. వివిధ రకాల వ్యాయామాలు చేయిస్తూ ప్లేయర్ల పురోగతిని పర్యవేక్షించారు. న్యూట్రిషన్ గైడెన్స్ ఇస్తూ ఆటగాళ్ల ఫిట్‌నెస్ మెరుగుపడేందుకు కృషి చేశారు. ఈ సీజన్‌లో పంజాబ్ ఫైనల్ వరకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మరోసారి ఆయనకు టీమ్ఇండియా స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌గా అవకాశం దక్కింది.

## తప్పు చేశా.. శ్రేయస్ అయ్యర్ నన్ను చెంపదెబ్బ కొట్టాల్సింది: శశాంక్ సింగ్



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ అదిరే ప్రదర్శన చేసి ఫైనల్‌కు వరకు వచ్చి చివరి మెట్టుపై బోల్తాపడింది. ఫైనల్‌లో ఆర్సీబీ చేతిలో 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన పంజాబ్.. తొలి క్వాలిఫయర్‌లో బెంగళూరు చేతిలో ఓడింది. ఇక, కీలకమైన రెండో క్వాలిఫయర్‌లో ముంబయి ఇండియన్స్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ముంబయితో చావోరేవో లాంటి మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన సహచర ఆటగాడు శశాంక్ సింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కీలక సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి శశాంక్ రనౌట్ కావడంతో శ్రేయస్ సీరియస్ అయ్యాడు. మ్యాచ్ గెలిచిన అనంతరం శశాంక్ కరచాలనం ఇవ్వడానికి ప్రయత్నించగా అయ్యర్ అతనివైపు కోపంగా చూసి ఏదో అన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ విషయంపై శశాంక్ స్పందించాడు.ఆ మ్యాచ్‌లో ఘోర తప్పిదం చేశానని అంగీకరించాడు. ఆ సమయంలో తనను చెంపదెబ్బ కొట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో శ్రేయస్ అయ్యర్‌ను మించిన కెప్టెన్ లేడు. అతను ఆటగాళ్లకు స్వేచ్ఛను ఇస్తాడు. అందరినీ సమానంగా చూస్తాడు. శ్రేయస్ అటిట్యూడ్ చూపిస్తాడని ఎవరూ అనరు. డ్రెస్సింగ్ రూమ్‌లో యువ ఆటగాళ్లతో చాలా సరదాగా ఉంటాడు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు సరైన సలహా ఇస్తే స్వీకరిస్తాడు. ఇలాంటి కెప్టెన్లు ఉండటం చాలా అరుదు. ముంబయితో మ్యాచ్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పు చేశా. అలా చేసినందుకు శ్రేయస్ నన్ను చెంపదెబ్బ కొట్టాల్సింది. మా నాన్న కూడా నాపై సీరియస్ అయ్యారు. ఫైనల్ వరకు మాట్లాడలేదు. నేను క్యాజువల్‌గా, బీచ్‌లో నడిచినట్లు వెళ్లాను. ఇది చాలా కీలక సమయం. నీ నుంచి ఇది అస్సలు ఊహించలేదని శ్రేయస్ నాతో అన్నాడు. కానీ, తర్వాత అతను నన్ను డిన్నర్‌కు తీసుకెళ్లాడు' అని శశాంక్ సింగ్ పేర్కొన్నాడు.

## సందడిగా అఖిల్ వెడ్డింగ్ రిసెప్షన్..



హైదరాబాద్: అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్ జైనబ్ వివాహం ఈ నెల 6న (శుక్రవారం) నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు.





పింక్ టై-డై చీరలో క్యాండిడ్ ఫోటోను షేర్ చేసిన ఆషికా రంగనాథ్, ప్రస్తుతం కార్తీతో సర్దార్ 2 మరియు చిరంజీవితో విశ్వంభర చిత్రాలలో నటిస్తున్న కన్నడ నటి ఆషికా రంగనాథ్

# సినిమా

## దేవదూత

అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలిగా సినీ ఆరంగేట్రం చేసిన జాన్వీ కపూర్ తనను తాను నటిగా నిరూపించుకుంటూ ఒక్కో మెట్టు ఎక్కుతోంది. అదే సమయంలో నిరంతర ఫ్యాషన్ సెన్స్‌తో ప్రజల దృష్టిని తనవైపు తిప్పేసుకోవడంలోనూ సక్సెస్ సాధించింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉంది. త్వరలో రామ్ చరణ్‌తో కలిసి పెద్ది మూవీలో కనిపించనుంది. అయితే తాజాగా ఆమె తనదైన యూనిక్ స్టైల్ తో కనిపించింది. జగదేక వీరుడు అతిలోక సుందరి పోస్టర్ ప్రింట్ చేసి ఉన్న క్లాసిక్ డెనిమ్ జీన్స్ షర్ట్ ధరించి కనిపించిందీ భామ. డెనిమ్స్ షర్ట్ వెనక భాగంలో ఈ పోస్టర్ ముద్రించి ఉంది. చిరంజీవి శ్రీదేవితో పాటు నాటి విలన్ అమ్రీష్‌పురి ఫోటో కూడా పోస్టర్‌లో ఉంది. ఈ స్పెషల్ డెనిమ్ జాకెట్ అంటే తనకు చాలా ఇష్టమని జాన్వీ తెలిపింది. శ్రీదేవిని ఒక దేవదూత అద్భుత యువరాణి అని పేర్కొంది. జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ ని తెరకెక్కిస్తే నటించేందుకు సిద్ధమేనని కూడా జాన్వీ ఇప్పటికే చెప్పింది.



## గోడ దూకి..



రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో దర్శకుడు హను రాఘవపూడి ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. షూటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చిన బాలీవుడ్ నటుడు అనుపత్‌ఖేర్‌కు అనుకోకుండా ఓ సమస్య వచ్చింది. సినిమా సెట్‌లోకి అడుగు పెట్టేందుకు ఆయనకు గోడ అడ్డం వచ్చింది. దీంతో ఆ గోడ దూకి షూటింగ్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లాడు. దీనికి సంబంధించిన వీడియోను ఆయనే స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. ఏదైనా జరగవచ్చు అంటూ హ్యాష్‌ట్యాగ్ జత చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 70 ఏళ్ల వయసులోనూ అనుపమ్ ఈ విధంగా చేయడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త ప్రయాణం

దక్షిణాది ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్లలో పూజాహెగ్డే ఒకరు. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను మెప్పించే ఈ భామ సందడి ప్రస్తుతం టాలీవుడ్‌లో తక్కువైనా.. తమిళంలో మాత్రం జోరు చూపిస్తోంది. అయితే ఆమె నటించిన సర్కస్, కిసీ కా భాయ్ కిసీ కా జాన్, దేవా లాంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేక పోయాయి. దీంతో కొన్నేళ్లుగా ఆమె కెరీర్ లో విజయం అనే పదానికి దూ రం గా ఉండాల్సి వచ్చింది. ఈ విషయమై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన పూజా.. తాను ఎన్నో సవాళ్లు, అనుభవాల తర్వాత ఇండస్ట్రీలో ఒక స్థాయిలో ఉన్నట్లు చెప్పింది. ఇంకా సాధించాల్సింది చాలా ఉందన్న ఈ భామ, పరాజయాల్ని అంగీకరించాల్సిందేనని చెప్పింది. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకేలా ఉంటానంది. అయితే కథలు, పాత్రలు ఎంచుకునే పద్ధతిని మార్చి ఇప్పుడు కొత్త ప్రయాణం మొదలు పెట్టాలనుకుంటున్నట్లు వెల్లడించింది. త్వరలో విజయ్‌తో కలిసి 'జన నాయగన్ ' మూవీతో ప్రేక్షకులను పలకరించడానికి సన్నద్ధమవుతోంది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.